# NFTE - BSNL

(Regd. No.4906)

Andhra pradesh circle branch - Vijayawada -4





## సర్క్యులర్ - 1

డియర్ కామ్రేడ్స్,

మన **NFTE- BSNL** సర్కిల్ యూనియన్ 2వ సర్కిల్ మహాసభలు చిత్తూరు జిల్లా తిరుపతి నగరంలో కామ్రేడ్ బి.గుర్రప్ప జిల్లా కార్యదర్శి నాయకత్వంలో తేది.13-14 డిశంబరు 2021న జరిగిన విషయం మీ అందరికి తెలిసిన విషయమే! అతి తక్కువ సమయంలో కామ్రేడ్ బి.గుర్రప్ప, వారి టీము శ్రమపడి దిగ్విజయంగా సభలు నిర్వహించటం అభినందనీయం అనటంలో సందేహంలేదు.

12వ తేదీన కార్యవర్గ సమావేశము మరియు 13-14 తేదీలలో జరిగిన ప్రతినిధుల సభలు కామ్రేడ్ బొబ్బా శ్రీనివాస చక్రవర్తి అధ్యక్షతన జరిగినవి. ప్రతినిధులలో సగం మంది యువకులు ఉన్నారు. ఇది హర్షించదగిన విషయం మాత్రమేకాదు. యూనియన్ భవిష్యత్తు కార్యాచరణకు ఉపయోగపడుతుందని ఆశించవచ్చు.ఆరోగ్యకర చర్చలలో కూడ వారు పాల్గొన్నారు. ఆలిండియా కార్యదర్శి కామ్రేడ్ చందేశ్వరసింగ్, యూనియన్ పాట్రన్ కామ్రేడ్ మల్లిశెట్టి జనార్ధనరావు, కామ్రేడ్ ఓబులేషు ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మరియు ఆలిండియా కోశాధికారి మరియు తెలంగాణా సర్కిల్ కార్యదర్శి కామ్రేడ్ ఎ.రాజమౌళి మహాసభలలో పాల్గొని వివిధ అంశాలపై వివరణాత్మకముగా మాట్లాడటం జరిగింది.

మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనటంలో కొన్ని అభిప్రాయ భేదాలు వచ్చినను, కామ్రేడ్ సిహెచ్.చంద్రశేఖర రావు మధ్యలో కొంత గందరగోళానికి గురైనను, చివరకు సరైన నిర్ణయం తీసుకోవటముతో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.అందుకు సహకరించిన కామ్రేడ్ చంద్రశేఖరరావు అభినందనీయుడు.

కామ్రేడ్స్,

**NFTE - A.P.**సర్కిల్ కార్యదర్శిగా అభిప్రాయ భేదాలను ప్రక్కనబెట్టి ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకొన్నందులకు కృతజ్ఞతలు. నాకున్న అనుభవాన్ని ఉపయోగిస్తూ, సర్కిల్‌లో ఉన్న అందరి నాయకుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుంటూ నాకిచ్చిన ఈ బాధ్యతలను నిర్వహిస్తానని మనస్ఫూర్తిగా తెలియచేస్తున్నాను. ఎలాంటి సంకోచంలేకుండా, కామ్రేడ్ ఓంప్రకాశ్‌గుప్తా ఆశయాలతోను మన ఎ.పి.సర్కిల్ మహానాయకుడైన కామ్రేడ్ ఎం.మధుసూదనరావుగారి స్ఫూర్తితో యూనియన్‌ను ముందుకు తీసుకొనిపోవటానికి అందరి సహాయ,సహకారాలను కోరుతున్నాను.

**క్రిస్మస్-2021 శుభాకాంక్షలు**

**మరియు**

**నూతన సంవత్సరం -2022 శుభాకాంక్షలతో**

భవదీయులు

(signature)

తేది. 20-12-2021

విజయవాడ

**(కర్లపూడి అంజయ్య)**

సర్కిల్ కార్యదర్శి

**NFTE- BSNL-A.P.** సర్కిల్

సర్కులర్-1 : వాట్స్‌యాప్ మరియు వెబ్‌సైట్ ద్వారా